# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 239 | వరంగల్ | శుక్రవారం, 19 జూన్ 2026 | పేజీలు : 02











# కలెక్టర్ బిజీబిజీ పర్యటన

**జనగామ, పాలకుర్తి వాణి :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం జిల్లాలో బిజీబిజీగా పర్యటించారు. అంగన్వాడీ కేంద్రాలు. ప్రభుత్వ బడులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. చిన్నారుల ఎదుగుదల, పోషకాహారం పై ఆరా తీశారు. పాఠశాలల్లో పారిశుధ్యం, విద్యా బోధన అంశాలపై తెలుసుకున్నారు. ఎరువుల కేంద్రాలను సందర్శించారు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం

## శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, పాలకుర్తి వాణి:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం గుర్రంగూడ ఎకో పార్క్‌లో మొక్క నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల / కళాశాలలో లైవ్ ద్వారా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తిలకించారు. అనంతరం జిల్లాలో వన మహోత్సవాన్ని కలెక్టర్ ప్రారంభించారు.







# అభివృద్ధి పనులను తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ, పాలకుర్తి వాణి** : గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. హైదరాబాద్ మెయిన్ రోడ్ నుండి గార్లకుంట, సూర్యాపేట రోడ్ వరకు వరద నీటి కాలువ రూ 910.00 లక్షలతో చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి పురోగతి ని తెలుసుకున్నారు. ప్రస్తుతం సెంట్ మేరీ స్కూల్ వద్ద చేపడుతున్న పనులను తనీకి చేసి.. సంబదిత అధికారులతో మాట్లాడిన కలెక్టర్ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రస్తుతం సెంట్ మేరీ స్కూల్ వద్ద చేపట్టిన వరద నీటికాలువను 35 నుండి 40 రోజులలో పూర్తి చేయవలెనని ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# కమిషనరేట్ పరిధిలో ఎస్ఐల బదిలీలు

హనుమకొండ, పాలకుర్తి వాణి: ఒకేసారి 23 మంది సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో 9 మంది మహిళా ఎస్ఐలు ఉండగ.. వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు బదిలీ అయిన 23 మంది ఎస్ఐలు ఉన్నారు.







# మొక్కలు నాటడం.. అందరి బాధ్యత

- ప్రకృతిని మనం కాపాడితేనే ప్రకృతి మనల్ని కాపాడుతుంది
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** పర్యావరణాన్ని రక్షించాలన్న, వాతావరణం సమతుల్యంగా ఉండాలన్న మొక్కల పెంపకం ఒకటే మార్గం అని కావున ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను కుడా తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామ పరిధిలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కుబడిగా మొక్కలు నాటకుండా నాటిన మొక్కలను పరిరక్షించి వాటిని వృక్షాలుగా చేసే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. గత 10ఏళ్లుగా ఈ కార్యక్రమం ద్వారా నాటిన మొక్కలలో 50శాతం మొక్కలు కూడా కాపాడలేక పోయమని అన్నారు. ఈ రోజు పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలన్నింటిని కాపాడాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. అలాగే వన మహోత్సవం సందర్భంగా నాటిన మొక్కలను కాపాడే విధంగా అటవీ శాఖ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రకృతితోనే మానవ మనుగడ ముడిపడి ఉందని ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని వెల్లడించారు. అడవులు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో మార్పులు ఏర్పడి ప్రకృతి వైరీత్యాలు ఏర్పడుతాయాన్ని పేర్కొన్నారు. అలాగే వన్య ప్రాణులు పంట పొలాలు నాశనం చేయడం, జనావాసాలోకి రావడం జరుగుతున్నాయని తెలిపారు. వన్య ప్రాణులు జనావాసాలలోకి రాకుండా బ్లాక్ ఫారెస్ట్ జోన్‌లు ఏర్పాటు చేసి పండ్ల మొక్కలు నాటలని సూచించారు. కావున ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ కస్తూరిభా గాంధీ పాఠశాలకు ఇప్పటికే కోటి 45లక్షలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే నిధులు కేటాయించినట్లు తెలిపారు. వారం రోజులలో ఆర్.వో వాటర్ ప్లాంట్, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. వారంలో ఒకేసారి వాటర్ ప్రారంభోత్సవం, అభివృద్ధి కోటి 45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తానని వెల్లడించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిని స్వంత బిడ్డలుగా చూసుకోవాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోమల, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపిల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, ఆర్డీవో, డిఆర్డీవో, జిల్లా అటవీ శాఖ అధికారి, తహసీల్దార్, ఎంపిడివో, ఎంఈవో, కస్తూరిభా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341